ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 88 | శనివారం 27 డిసెంబర్ 2025 | పేజీలు -8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




## మేధకు చిరునామా

# భారత్




- మన పురాణ పురుషుల గొప్పలు తెలుసుకోవాలి..
- బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే అర్జునుడు యోధుడు..
- ఇవన్నీ మన పిల్లలకు తెలియ జేయాలి...
- భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది...
- తిరుపతి విజ్ఞాన్ సమ్మేళన్‌లో సిఎం చంద్రబాబు..

**తిరుపతి, డిసెంబర్ 26 :**

భారత్‌లో మేధకు కొదవ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హాలీవుడ్‌లో హీరోల కంటే మన పురాణాల్లోని పురుషులు గొప్ప వారని మన పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని వారికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మహాభారతంలో అర్జునుడు మహాయోధుడని వారికి చెప్పాలన్నారు. కృష్ణుడు, మహాశివుడి మహత్యాల గురించి పిల్లలకు వివరించాలని తెలిపారు చంద్రబాబు. శ్రీరాముడిని




## క్రికెట్ యువ సంచలనం సూర్యవంశీకి

# బాల పురస్కార్

### రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26 :**

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే 2025-26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం (మిగతా 2లో)

# రౌడీయిజాన్ని సహించం

- రప్పారప్పా అంటూ జంతుబలులు.. రక్తాభిషేకాలా..
- ఇలాంటి దుర్మార్గాలను సహించబోం..
- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు




**తిరుపతి, డిసెంబర్ 26 :**

హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీ కరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీక రించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు (మిగతా 2లో)

# దేశాన్ని లీడ్ చేయాలి

- బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి..
- మీ శ్రమే..మీ జీవితానికి దారి చూపే బాటసారి..
- విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబరచాలి..
- తాను నిమ్మకూరు రావడం ఓ తీపి జ్ఞాపకం...
- బస్సులో పామర్రుకు సినిమాకు వెళ్లేవాళ్లం..
- తల్లిదండ్రుల కష్టంతోనే ఈ స్థాయిలో వున్నా..
- గురుకుల బాలికలతో నారా భువనేశ్వరి..



**విజయవాడ, డిసెంబర్ 26 :**

విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే (మిగతా 2లో)

## పరకామణి కేసులో

# కీలక పరిణామం

### నిందితుడు రవికుమార్ ఆస్తులపై హైకోర్టుకు ఏసిబి నివేదిక



**తిరుపతి, డిసెంబర్ 26 :**

తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన (మిగతా 2లో)

# హెచ్1 వీసాల్లో జాప్యం

- వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన..
- సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం..
- విదేశాంగాశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26 :**

అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా ప్రక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల ప్రక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ ప్రక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి (మిగతా 2లో)

## ఆర్టీసీలో మెడికల్ అన్‌ఫిట్

# ఉద్యోగులకు శుభవార్త

### ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ, డిసెంబర్ 26 :**

మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంలో విలీనం అనంతరం మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనానికి ముందు మెడికల్ అన్ ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం ఉండదే. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్పోరేషన్‌లో ఉండగా 21 కేటగిరీలో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్నామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరీల్లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి కండక్టర్, రికార్డు ట్రేసర్, అసిస్టెంట్ మెకానిక్ /శ్రామిక్



ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హత బట్టి ఉద్యోగాలివ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ ఉద్యోగానికీ అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మెడికల్ అన్ ఫిట్ వల్ల వాలంటరీ రిటైర్డ్ అవ్వాలనుకునే వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు చేకూరేలా తదుపరి చర్యలు తీసుకోవాలని ఎపీపీటీడీ కమిషనర్‌కు (మిగతా 2లో)

## ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేసిన

# సుప్రీం చీఫ్ జస్టిస్




**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26 :**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై (మిగతా 2లో)

# మేధకు చిరునామా భారత్



(మొదటి పేజీ (తరువాయి)

మించిన మర్యాద పురుషోత్తముడు లేడని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం గొప్పదని మన పిల్లలకు చెప్పాల్సి ఉందని సూచించారు. కంసుడు లాంటి రాక్షసుల గురించి కూడా వారికి తెలియాల్సి ఉందన్నారు. అప్పుడే మన పిల్లలు మంచికి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోగలరని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైథాలజీ గురించి అందరూ మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలో మళ్లీ విలువల గురించి సమాజానికి తెలియజేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని చెప్పారు. యోగా ద్వారా భారతదేశం యూనివర్సల్ హెల్త్‌ను అందించిందన్నారు. జీరోను భారతీయులే కనిపెట్టారని గుర్తు చేశారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం మన దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

సౌర, పవన విద్యుత్తుపై అధికంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ అమరావతి నుంచి ఆపరేట్ చేయబోతున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయడానికీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏపీకి ఇప్పటికే గూగుల్ వచ్చిందని.. మైక్రోసాఫ్ట్ కూడా రావాలని చూస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని వివరించారు. ఇది దేశ అభ్యున్నతికి కూడా కారణమవుతోందన్నారు. టెక్నాలజీలో మనం ప్రపంచంలో ఎవరికి తక్కువ కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం పేర్కొన్నారు.

# దేశాన్ని లీడ్ చేయాలి



(మొదటి పేజీ (తరువాయి)

సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

## ఆళ్లగడ్డ సమీపంలో
# ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీ కొన్న ట్రావెల్ బస్సు.. ప్రమాదంలో నలుగురు మృతి
### ప్రమాదంపై మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆరా..

(మొదటి పేజీ (తరువాయి)

ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.

# సూర్యవంశీకి బాలపురస్కార్




(మొదటి పేజీ (తరువాయి)

36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు.
ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

# సాహసబాలలకు పురస్కార్ అవార్డులు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26 :**

న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సిట్ దూకుడు

### ఆరా మస్తాన్ రెండోసారి విచారణ
### సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్

**హైదరాబాద్, డిసెంబర్ 26 :**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.
సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించుకున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై
గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రౌడీయిజాన్ని సహించం

(మొదటి పేజీ (తరువాయి)

చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# హెచ్ 1 వీసాల్లో జాప్యం

(మొదటి పేజీ (తరువాయి)

ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# కీలక పరిణామం

(మొదటి పేజీ (తరువాయి)

అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

# సుప్రీం చీఫ్ జస్టిస్

(మొదటి పేజీ (తరువాయి)

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

# ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ (తరువాయి)

ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. అలాగే తదుపరి చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆర్టీసీలో ఉద్యోగులందరికీ ప్రయోజనాలివ్వడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వడంపై ఆనందం తెలుపుతున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఎ నేతలతో పాటు ఆర్టీసీ ఈయూ, కార్మిక పరిషత్ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## పలువురు మున్సిపల్
# కమీషనర్ల బదిలీలు

**అమరావతి, డిసెంబర్ 26 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన విభాగంలో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. ఏపీ సర్కార్ మొత్తం 11 మంది మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూటమి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు పట్టణాల్లో పరిపాలనా మార్పులు అమల్లోకి వచ్చాయి. ఈ బదిలీలతో మున్సిపల్ పరిపాలనలో సమర్థత పెంచడం, పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వివిధ పట్టణాల్లో కొత్త అధికారుల నియామకంతో పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. కొత్త బదిలీల్లో భాగంగా పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా డి. పావనిని నియమించింది.. అనంతపురం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎం. అంజయ్యకు పోస్టింగ్ ఇచ్చింది. తిరుపతి అదనపు మున్సిపల్ కమిషనర్‌గా యు. శారదాదేవిని నియమించింది. పెదన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్‌ను నియమించింది. చీరాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో డేనియల్ జోషెఫ్‌ను చీరాల మున్సిపల్ కమిషనర్‌గా నియమించింది.



గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

## శరణుఘోషతో మారుమోగిన పురవీధులు..

**కనేకల్లు, డిసెంబర్ 26:**

కనేకల్ పట్టణంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 36వ గ్రామోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవంలో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని ఉదయం 6 గంటలకు మేళ తాళాలతో శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి వసంత ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుణ్యాహవచనం నవగ్రహ ఆరాధన ప్రధాన కలిసే స్థాపన పంచామృత సహిత రుద్రాభిషేకం గణపతి నవగ్రహ ప్రధాన హెూమాలు పూరా?హుతి అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారిని బంగారు వ్రతంపై ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాల మధ్య విద్యుత్ దీపాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా దిగువగేరి వరకు ఊరేగింపుగా వెళ్లి గ్రామం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప,చిక్కన్న,నాగప్ప ఆలయ అధ్యక్షులు నాగభూషణం,సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిలు,రాపా ప్రకాష్, కోశాధికారి సుధాకర్ కమిటీ సభ్యులు హెూటల్ శివ, మల్లికార్జున,వంట మాస్టర్ శివ, అర్చకులు వినయ్ స్వామి మాలవేసిన స్వాములు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్ లోని సిపిఐ ఆఫీసులో పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన మండల కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత డానియల్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశపు గడ్డమీద సిపిఐ కి వంద సంవత్సరాల అనే నినాదంతో దేశమంతా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గుత్తి పార్టీ ఆఫీసులో కూడా ఘనంగా నిర్వహిస్తున్నాం అని ఉత్తర ప్రదేశ్ లోనే కాన్పూర్లో ఆవిరవేంచి అప్పటినుండి ఇప్పటివరకు స్వతంత్ర పోరాటంలో అదేవిధంగా ప్రజలకు కావాల్సిన కూడు గుడ్డ నీడ దున్నేవానికి భూమి కావాలని నిరంతరము ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నటువంటి కమ్యూనిస్టు పార్టీ వీరులను వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్ బాబు మండల సహాయ కార్యదర్శి వెంకట్ రాముడు పట్టణ సహాయ కార్యదర్శిలు మహమ్మదా నజీర్ మధుసూదన్ రావు ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్బి రామంజి ,సురేష్ ,భాష, రామకృష? ,షఫీ గోపాల్ బెస్తగిరి, కుమార్ ,నూర్జహాన్, మల్లీ ,ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.



చెత్త సేకరణ బండ్లు, డబ్బాలు తరలిస్లున్న సిబ్బంది

# పల్లెలకు చెత్త సేకరణ బండ్లు పంపిణీ

**కనేకల్, డిసెంబర్ 26:**

కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం నుండి ఫుడ్ కార్ట్స్ (చెత్త సేకరణ బండ్లు) తెప్పించి పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకు స్వఛ్ఛభారత్ కార్యక్రమం కింద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను సేకరించి శుభ్రంగా నిర్వహించేందుకు ఈ ఫుడ్ కార్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కనేకల్ మండల పరిధిలోని గ్రామాలతో పాటు, ఇక్కడి నుంచి రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలానికి కూడా ఫుడ్ కార్ట్స్ పంపిస్తున్నామని చంద్రమౌళి తెలిపారు. గ్రామస్థులు స్వఛతేపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు.స్వఛమైన గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, అందరూ కలిసి శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిఐటియు జాతీయ మహాసభల విజయవంతం చేద్దాం

**గుత్తి, డిసెంబర్ 26:**

విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా జీపు జాత నిర్వహిస్తున్నారు. జాతీయ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే మహాసభలు విజయవంతం చేయాలని అనంతపురం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపుయాత్ర ఈరోజు అనంతపురంలో బయలుదేరి సాయంత్రం గుత్తి పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర , నాయుడు , మండల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తి సిఐటియు నాయకులు జీప్ యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వం కార్మికుల చట్టాలను కార్మికుల హక్కులను నెరవేరియం చేస్తుందని ఈ జాతీయ మహాసభల్లో కార్మికుల సమస్యలపై చర్చించి దేశ వ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్, గుత్తి నాయకులు మల్లేష్, రేణుక, మల్లికార్జున, సూరి, మురళి, నాయకులు నవీన్ యాదవ్, బాలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు



జీపు జాతలో ప్రసంగిస్తున్న జిల్లా నాయకులు

# ఘనంగా సిపిఐ శత వసంత వార్షికోత్సవ వేడుకలు

## పార్టీ జెండా ఎగరవేసిన సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్ .. కేక్ కట్ చేసి సంబరాలు..

**కనేకల్, డిసెంబర్ 26:**

సిపిఐ శత సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు కనేకల్‌లో ఘనంగా నిర్వహించారు. కనేకల్ పట్టణం సిపిఐ కార్యాలయంలో శుక్రవారం మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ కేక్ కట్ చేసి,పార్టీ జెండా ఎగురవేశారు. పార్టీ జెండాకు ఉన్న గొప్పతనాన్ని బడుగు, బలహీన వర్గాల కోసం సాధించిన పోరాటాలను స్మరించుకున్నారు. ఆనాటి రోజుల్లో సిపిఐ పార్టీ స్థాపించిన రోజు1925 డిసెంబర్ 26 తారీకున కాన్పూర్ జిల్లాలో ఆనాటి మహా మహా నాయకులు అప్పట్లో మనదేశంలో తెల్ల దొరలు బ్రిటిష్ పాలన కొనసాగే సమయంలో వారు మన భారతదేశ సంపద తెల్లదొరలు దోచుకుని వారి దేశాలకు తరలిస్తున్న సందరరేలో ఆనాటి భారతీయులు తెల్ల దొరల చేతులలో బానిస సంకెళ్లుగా ఉండి తెల్లదొరలు చెప్పిన పనులు, వెట్టి చాకిరి చేసి వారుఇచ్చింది తీసుకొని అందిన కాటికి సగం కడుపు నింపుకొని జీవించారన్నారు. దోచుకుంటున్న కని జ సంపాదన దోచుకుని పోతుంటే వాళ్లని ఎదిరించే ధైర్యం లేక ఎదిరించే నాయకత్వం లేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అప్పటిలో మొదలైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్థాపించి భారతీయులందరిని ఒక తాటిపై తీసుకుని వచ్చి తెల్లదొరలకు



పార్టీ జెండా ఎగరవేస్తున్న మండల సిపిఐ కార్యదర్శి గౌస్ పీర్



సిపిఐ శత సంవత్సరాలు వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు

ఎదిరించాలంటే మనమంతా కమ్యూనిస్టు సిద్ధాంతాలు కమ్యూనిస్టు బాటలో నడిచి పోరాడి ఎదిరిస్తే తప్ప వారికి ఒంటరిగా ఎదిరించలేము కాబట్టి అప్పుడు మొదలైన రెపరెపలాడే ఎర్రజెండా పట్టుకుని తెల్ల దొరల పైన ఉద్యమించిందన్నారు. పార్టీ ఉద్యమాలు పోరాటాలు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడి నిరుపేదలకు ఇంటి స్థలాలు, రైతుల కోసం వ్యవసాయం కార్మికుల కోసం భవన నిర్మాణాం, కార్యకర్తల కోసం వారిహక్కుల కోసం పోరాటాలు కొనసాగించింది అన్నారు.

పార్టీ పేదల కోసం పోరాడుతుండడంతో పార్టీ సిద్ధాంతాలు నచ్చి కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సిపిఐ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి ముళ్ళ శర్మాస్ వలి, ఎస్ బషీర్ అహ్మద్,సిపిఐ అనుబంధం ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జే దాదా పీర్,ఏపీ రైతు సంఘం కనేకల్ మండల అధ్యక్షుడు ఎస్ హెచ్ షఫీ, సిపిఐ అనుబంధం ఆల్ ఇండియా తంజిమే ఏ ఇన్సాఫ్ కమిటీ ఎజుకుటీ నెంబర్ కాగిడి జిలాన్,నూర్ మొహమ్మద్, మాబు భాష, బిస్కట్ ఇషా, టైలర్ ఇషా,వలి,రూపం గుడి దాదు,టైలర్ దాదు, మాల్యం శాఖ కార్యదర్శి డి చంద్ర, హుస్సేన్,తారక రామ్ నగర్ శాఖకార్యదర్శి పి హుస్సేన్, సహాయ కార్యదర్శి తిప్పే స్వామి,ఇందిరమ్మ కాలనీ శాఖకార్యదర్శి సలీమా,ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మండల కార్యదర్శి ఎస్ ఆబిదబి, సహాయ కార్యదర్శులు ముళ్ళ సర్వాస్, బి పద్మ,కోశాధికారి బి లలిత,కొత్తపల్లి సీనియర్ నాయకులు లక్ష్మణ్, తిప్పేస్వామి, సిపిఐ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు సన్మానం

## జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కలేకుర్తి లాలెప్ప ..

**కనేకల్ డిసెంబర్ 26:**

టిడిపి సీనియర్ నాయకుడు కలేకుర్తి లాలెప్ప అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు శుక్రవారం రాయదుర్గంలోని ఆయన ఛాంబర్‌లో కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలెప్ప మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో సేవలు చేసి నందుకు గౌరవప్రదంగా పార్టీ నాకు ఈ అవకాశం ఇచ్చిందని అందుకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సైతం సహకరించడం వల్లే ఈ పదవి నాకు అందింది అన్నారు. ప్రజలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ పార్టీకి సేవలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వన్నారెడ్డి, ఉప్పర సహకార సంఘం డెవలప్మెంట్ అండ్ వెలేూరే చైర్మన్ ఆనంద్ రాజ్, సహకార బ్యాంకు చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, చెరువు సంఘం అధ్యక్షుడు రమేష్ లు పాల్గొనగా, అంతకుముందు కనేకల్ లో టిడిపి సీనియర్



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సత్కరిస్తున్న మండల టిడిపి నాయకులు

నాయకులు లాలెప్పను టిడిపి సీనియర్ నాయకులు వేలూరి మరియప్ప,హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, మార్కెట్ యార్డ్ అడ్వైజర్ చాంద్ బాషా, షేక్షావలి, శరభన్న గౌడ జిలాన్, కురబతిప్పేస్వామి, ప్రసాద్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు లాలెప్పని సత్కరిస్తున్న మండల టిడిపి నాయకులు. హనకనహాల్ గ్రామ టిడిపి నాయకులు

# పేదల గుండె చప్పుడు సీపీఐ ఎర్రజెండా వందేళ్ల వార్షికోత్సవం

## సీపీఐ రాష్టకార్యవర్గసభ్యులు సి.జాఫర్..

**యాడికి, డిసెంబర్ 26 :**

పెద్దవడుగూరులో శుక్రవారం తాడిపత్రి సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ , సీనీయర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నారాయణ అద్వర్యంలో వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట కార్యవర్గ సభ్యులు సీ.జాఫర్ మాట్లాడుతూ దేశంలో బ్రిటీష్ వలసవాద ప్రతిఘటన మొదలుకొని స్వాతంత్ర్యానంతరం జరిగిన అనేక సంస్కరణల వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పోషించిన పాత్ర అనిర్వచనీయమైంది. దేశంలో సమసమానత్వాన్ని సాధించడం కోసం, కార్మిక వర్గానికి దక్కాల్సిన న్యాయం, శ్రమకు దక్కాల్సిన గౌరవం కోసం అవిశ్రాంతంగా సీపీఐ సాగించిన రాజకీయ కృషి దీనికి నిదర్శనం. ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో పార్టీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, పరిధి తగ్గినా దేశంలో ప్రజాస్వామ్య, గణతంత్ర పునాదులు వేయడంలో గొప్ప పాత్ర వహించి దేశ రాజకీయ ఉద్యమాల చరిత్రలో సీపీఐ చెరగని ముద్ర వేసిందన్నారు. 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడే నాటికి దేశంలో వలసపాలన సాగుతోందన్నారు. ఈ తరుణంలో దేశంలోని కోట్లాది మంది కార్మికవర్గ పోరాటాల నుంచి పార్టీ ఆవిర్భవించిందన్నారు. ప్రారంభం నుండే శ్రామికవర్గ సమానత్వం కోసం విప్లవాత్మకమైన పోరాటాలు నిర్వహించిందన్నారు. రానున్న వందేళ్లలో వలసరాజ్య విముక్తితో పాటు ఆశాజనకమైన సోషలిజం లక్ష్యాన్ని సాధించేదిశగా అడుగులు వేసిందన్నారు.. ట్రేడ్ యూనియన్ల ద్వారా శ్రామికుల పని గంటల కోసం, ఇతర హక్కుల కోసం దేశ వ్యాప్తంగా అన్ని చోట్ల పోరాటాలు నిర్వహించిందన్నారు. సామాజిక న్యాయం కోసం పార్టీ నిర్వహించిన అన్ని దశల పోరాటాల్లో ప్రజాస్వామ్య బద్ధంగానే వ్యవహరించిందన్నారు. ప్రజాస్వామ్యం లేకుండా సమానత్వం, స్వేఛ్ఛే అసంపూర?మని సీపీఐ నమ్మింది. ఆ దృఢమైన నమ్మకాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నడూ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్. పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

వదులుకోలేదన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ అంటే విదేశీ ఆలోచనలున్న పార్టీ అని చాలా మంది విమర్శకులు ఆరోపిస్తూనే ఉన్నారన్నారు. మార్క్సిజం అనేది యూరప్‌కు చెందిన భావన అని, ఆ భావనల నుంచి సీపీఐ ఉదవించిందని వాదిస్తున్నారన్నారు. అయితే ఆ వాదనలు చేసేవారు మార్క్సిజం సజీవమైనదనే విషయాన్ని విస్మరిస్తున్నారన్నారు. భారత దేశంలో జనించిన బౌద్ధం ప్రపంచ వ్యాప్తమైనట్లే మార్క్సిజం వెలుగులు కూడా భారతీయ సమాజంలో సరిహద్దులు దాటుకొని ప్రసురించింది. మార్క్సిజం ఎక్కడి నుంచి వచ్చిందనే వాదన ముఖ్యం కాదని, ఆ సిద్ధాంతం భారత దేశంలో చేసిన కృషిని గుర్తించడమే ముఖ్యం అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉశేన్ పీరా, రంగనాయకులు, ఓబిరెడ్డి, ఆదినారాయణ, సుధాకరగౌడు ,రంగస్వామి, అల్లాబకాష్ నాగేంద్ర, శ్రీనివాసులరెడ్డి, కిరణ్, రామయ్య, నారాయణస్వామి, ముత్యాలరెడ్డి, ఆదిరంగారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ నాయకులకు సన్మానిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్. సిపిఐ సమావేశానికి వచ్చిన కార్యకర్తలు.



సమావేశమైన ఆలయ కమిటీ సభ్యులు

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఆలయ కమిటీ సమావేశం

**యాడికి, డిసెంబర్ 26 :**

యాడికి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల 30వ తారీఖున జరగబోయే వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై చర్చించి ఆలయ కమిటీ గ్రామస్తులు పెద్దలు. ఆలయ ప్రధాన అర్చకులు హరిస్వామిని వైకుంఠ ఏకాదశి మహెూత్సవం వైభవంగా జరపాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు.ఆలయ కమిటీ సభ్యులు. గ్రామ పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.




దోమలపై దండయాత్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీ

**తాడిపత్రి, డిసెంబర్ 26:**

పట్టణంలోని విజయనగర్ కాలనీలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీ చేపట్టారు. సంజీవనగర్ 24 సచివాలాయం పరిధిలో విజయనగర్ కాలనీలో కౌన్సిలర్ కోటా సుశీలమ్మ, తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇన్ ఛార్జ్ కోట లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర ర్యాలీ చేపట్టి, పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



రూరల్ సీఐ వెంకటరమణను సత్కరిస్తున్న మండల వైఎస్ఆర్సిపి నాయకులు

# రూరల్ సీఐ వెంకటరమణకు సన్మానం

**కనేకల్, డిసెంబర్ 26:**

మండల వైఎస్సార్ సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోలీసులకు ఇచ్చే ఏబిసిడి అవార్డుకు అర్హత సాధించడంలో ముఖ్య భూమిక పోషించిన వారి టీం ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో అదుతేమైన ప్రతిభతో సైబర్ క్రైమ్ నేరస్తులను చాకచక్కంగా అరెస్టు చేసిన సందరరేగా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మాల్యం బ్రహ్మానందరెడ్డి అన్నారు. అలాంటి అదుతేమైన కేసులను చేపించడంతో రాష్ట్రంలో జిల్లా పోలీసులకు గౌరవం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న,పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చింతరాయుడు ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దృశ్యం

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

**తాడిపత్రి, డిసెంబర్ 26:**

శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై పట్టణ ఎస్సై గౌస్ బాషా, అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పునస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, దర్శన వేళలు, ఏ సమయం నుంచి ఏ సమయం వరకు ఉంటుందన్న వివరాలను టౌన్ ఎస్సై గౌస్ బాషా, ఆలయ ఈవో రామాంజనేయులు, తాత్కాలిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అసౌకార్యాలకు కలగకుండా, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.



ఫెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

## పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

**అమరాపురం, డిసెంబర్ 26:**
అమరాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక శుక్రవారం మండల పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు కే. నరసింహప్ప, కార్యదర్శి ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో జరిగినది. మండల పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు హెచ్. బుడెన్ సాబ్, ఉప అధ్యక్షులు ఎన్. నాగప్ప, కార్యదర్శి పి. ఎస్. నిజాముద్దీన్, సహకార్యదర్శి టి. మహబూబ్ జాన్, బసవ లింగప్ప, కోశాధికారి నాగరాజు, సభ్యులు సభ్యులు రామప్ప, వీరకేతప్ప, భద్ర చలప్ప,గుజ్జారప్ప, లింగప్ప ఏకగ్రీవంగా ఎంపికైనట్లు గౌరవ అధ్యక్షులు కే నరసింహప్ప తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మండలంలో పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.



## బాధ్యతలు చేపట్టిన నల్లమాడ సిఐ శ్రీనివాసులు

**నల్లమాడ, డిసెంబర్ 26:**
నల్లమాడ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న సీఐ పుట్టపర్తి డి సి ఆర్ కార్యాలయానికి బదిలీ చేసి అక్కడ విధుల్లో ఉన్న శ్రీనివాసులను నల్లమాడ సర్కిల్ కు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సీఐ నల్లమాడ సర్కిల్ కార్యాలయానికి విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని నల్లమాడ, ఓడి చెరువు, అమడగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలను కొనసాగించినా, ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.శ్రీనివాస్ మూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

## పార్లమెంటరీ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ మూర్తికి ఘన సన్మానం

### రిటైర్డ్ ఆర్మీ కల్లప్ప, ఏఎస్ఐ బషీర్..

**అగళి, డిసెంబర్ 26 :**
శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరిగేపల్లి బి శ్రీనివాస్ మూర్తిని శుక్రవారం రిటైర్డ్ ఆర్మీ కల్లప్ప తో పాటు సింగల్ విండో డైరెక్టర్ శివప్ప ఏఎస్ఐ బషీర్, శాలువాకప్పి మణిమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామాల వారిగా అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు.

## వృద్ధుడి అదృశ్యం

**రొళ్ల, డిసెంబర్ 26 :**
మండలంలోని దాసప్ప పాళ్యం గ్రామానికి చెందిన వృద్ధుడు తిమ్మప్ప బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి కనపడకుండా పోయడానికి అతని సోదరులు రామచంద్రప్ప తెలిపారు. బెంగళూరులోని తన కుమార్తె ఇంటికి వెళుతానని చెప్పి వెళ్లి బెంగళూరులోని బొమ్మనహళ్లి వద్ద కుమార్తె ఇంటికెళ్లకుండా అదృశ్యమైనట్లు సోదరుడు రామచంద్రప్ప తెలిపారు. బంధువులు చుట్టుపక్కల వారిని విచారించిన ఆచూకీ దొరకలేదని తెలిపారు.



## శ్రీ మహాలక్ష్మికి విశేష పూజలు

**అమరాపురం, డిసెంబర్ 26:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో నూతనంగా వెలిసిన శ్రీ మహాలక్ష్మి దేవాలయం. శుక్రవారం వైభవంగా శ్రీ మహాలక్ష్మికి అభిషేకం, కుంకుమ అర్చన, వివిధ రకాల పూజలు ప్రధాన అర్చకులు జోగప్ప స్వామి, సిద్ధార్థ స్వామి నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి దేవికి పూలతో అలంకరణ చేసి వచ్చిన భక్తాదులకు మంగళహారతి ,తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పండ్లు, పూలు అమ్మవారికి సమర్పించి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. అన్నదానం నిర్వహించారు.



# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

### ప్రభుత్వం నిర్దేశించిన ధరకే దుకాణదారులు అమ్మాలి.... వ్యవసాయ అధికారి నాగరాజు.. తహసీల్దార్ సుబ్బారావు..

**అగళి, డిసెంబర్ 26 :**
మండలంలో ఉన్న నరసంబుది రైతు సేవా కేంద్రం,షిరిడి సాయి ట్రేడర్స్,అగళి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,ఎరువుల దుకాణాలను శుక్రవారం ఎమ్మార్వో సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎరువులను,నిర్దిష్టమైన ధరలకు అమ్ముతున్నారా లేదా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారా లేదా, ఎరువుల నిల్వలలో అవకతవకలు ఉన్నాయా,ఎరువులను రైతులకు సరైన ధరలకు అమ్ముతున్నారా లేదా అన్న అంశంపై తనిఖీ చేసి, యజమానులు, రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల షాపుల యజమానులు కచ్చితంగా ప్రభుత్వం నిర్దేశించిన,రేటు కి అమ్మాలని,ఆన్లైన్లో ఈ పాస్ నమోదు చేయాలని,రిజిస్టర్ లో కూడా అప్డేట్ చేసుకోవాలని లేకపోతే కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు కూడా సిఫారసు చేసిన మేరకు పంటలను బట్టి పంట దశ ను బట్టి మాత్రమే యూరియా ఇతర ఎరువులు వాడాలని, నానో యూరియా నానో డీఏపీ వాడాలని రైతులకు దాని గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రైవేట్ షాపులలోను, సొసైటీ లోను,అన్ని రైతు సేవా కేంద్రాలలోనూ ఎరువుల ఇండెంట్ పెట్టడం జరిగిందని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా వస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనకు ఈ రబీ సీజన్లో వేరుశనగ,మొక్కజొన్న, రాగి, పశుగ్రాసం,మల్బరీ,కూరగాయలు,ఇతర పంటల సాగు చేస్తున్నారని ఆ పంటల విస్తీరా?న్ని బట్టి పంటలకు ఏ దశలో ఎంత అవసరమవుతుందో ఆ దశలకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంచుతామన్నారు.



నరసంబూది రైతు సేవా కేంద్రంలో రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం





అగళి పిఎసిఎస్‌లో ఎరువులను తనిఖీ చేస్తున్న ఏవో నాగరాజు,తహసీల్దార్ సుబ్బారావు
ప్రైవేట్ దుకాణంలో ఎరువులను పరిశీలిస్తున్న ఏవో నాగరాజు తాసిల్దార్ సుబ్బారావు

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే కరెంటోళ్ల జనబాట

### విద్యుత్ శాఖ ఏడి రఘు ..

**అగళి, డిసెంబర్ 26 :**
గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వము"కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మండల విద్యుత్ శాఖ ఏడి రఘు పేర్కొన్నారు.కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగళి మండలం పరిధిలోని ఆలూడి గ్రామానికి విద్యుత్ శాఖ ఏడి రఘు తన సిబ్బందితో తరలి వెళ్లారు.అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యుత్ సరఫరా లో సమస్యలను పరిష్కరించి,నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వము ప్రతి మంగళవారం,శుక్రవారం ఎంపిక చేసిన గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ముఖ్యంగా 11 కేవీ, ఎల్ టి లైన్ లో వ్యవసాయ విద్యుత్తు లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరి చేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు,తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం,ఆలూడి గ్రామంలోని ప్రజలు వివిధ రకాల విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి రావడంతో వాటిని ఆన్లైన్లో నమోదు చేసి పంపినట్లు ఏడి రఘు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి రఘు తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది సీనియర్ లైన్మెన్ లు చంద్రప్ప, ఉమాపతి, జేఎల్ఎం డి. తిప్పేస్వామి, ముద్దరాజు, తిప్పేస్వామి,నాగరాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



కరెంటోళ్ల జన బాటలో పాల్గొన్న ఏడి రఘు



సమస్యలను ఆన్లైన్లో నమోదు చేస్తున్న విద్యుత్ అధికారులు

## 28 న అమరాపురం వైద్య ఆరోగ్యమైత్రి కూటమి

### యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.. డాక్టర్ బసవరాజు..

**అమరాపురం డిసెంబర్ 26.**
అమరాపురం ఈనెల 28 న. ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైద్య ఆరోగ్య మైత్రికూటమి మరియు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గ%శీ% వారిచే ఉచిత వైద్య శిబిరం . నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బసవరాజు పేర్కొన్నారు. డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ శ్రీ వ్యాధి నిపుణులు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గం. డాక్టర్ ఓంకారనాయక్ సస్త్ర చికిత్స నిపుణులు పావగడ పాల్గొంటారని డాక్టర్ బసవరాజు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# అవసరం ఉన్న ప్రతి రైతుకి యూరియా అందించాలి

### ఆర్డీవో సువర్ణ..

**నల్లమాడ, డిసెంబర్ 26:**
అవసరం ఉన్న ప్రతి రైతన్నకు యూరియాని అందజేయాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. శుక్రవారం నల్లమాడ రైతు సేవా కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా రైతన్నల కోసం కేటాయించిన యూరియా బస్తాల వివరాలపై ఆరా తీశారు. రికార్డులు తనిఖీ చేసి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రైతన్నలకు అందజేయాలని, యూరియా బస్తాలు పక్కదారి పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

**రైతులు యూరియా తీసుకెళ్లాలి.. ఏవో అబ్దుల్ హక్**

నల్లమాడ మండలానికి చెందిన రైతన్నలు అవసరం ఉన్న వారు యూరియా బస్తాలను తీసుకెళ్లాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన సొమ్మును చెల్లించి ఆధార్ నెంబర్ నమోదు చేయించి యూరియా బస్తాలను తీసుకెళ్లొచ్చు అన్నారు. ఆయన రైతు సేవా కేంద్రాలను పరిశీలించి అర్హులైన రైతులకు యూరియా అందజేయాలని తమ సిబ్బందిని సూచించారు. అదేవిధంగా మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు మాత్రమే యూరియా బస్తాలను అమ్మాలన్నారు. అత్యధిక ధరలు రైతుల నుండి వసూళ్లకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



నల్లమడ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో సువర్ణ



రైతన్నలకు యూరియా అందజేస్తున్న దృశ్యం.



నల్లమాడలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్



గడపగడపకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

## గడప గడపకు వాల్మీకుల గిరిజన రిజర్వేషన్ల హక్కుల సాధన ఉద్యమం

**అగళి, డిసెంబర్ 26 :**
మనం మన జాతి గిరిజన రిజర్వేషన్ల హక్కులు సాదించుకుంటాం అని సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం మహర్షి వాల్మీకి బోయ సంఘం అంతరాష్ట్ర కో ఆర్డినేటర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కరిదాసనపల్లి గామంలో అగళి మంజుతో పాటు గ్రామ యువకుల ఆద్వర్యంలో వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంపై 2017 సంవత్సరంలో గౌరవ చంద్రబాబు నాయుడు,వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని అసె%శీ%బ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన తీర్మానంను వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆమలు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ ఉద్యమ కార్యక్రమం లో రావుడి శ్రీ ఆంజనేయ వాల్మీకి అసోసియేషన్ కరిదాసనపల్లి,అగళి మండలం..వాల్మీకి సెక్రటరీ రవికుమార్, మడకశిర నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బి రవికుమార్, మాజీ చెరువు ప్రెసిడెంట్ భూతన్న,టిడిపి మెంబర్ చంద్రప్ప,రావుడి పంచాయతీ కో కన్వీనర్ చెన్నప్ప,భూతన్న, గంగాధర,భూతన్న, తిప్పమ్మ,రాజమ్మ,కవిత, భూమిక,తిప్పమ్మ, అమాజక్క,గ్రామంలోని ఇతర వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క వాల్మీకి సోదర సోదరీ మణులందరికీ నాయకులు ఉద్యమాభి శుభాకాంక్షలు తెలియజేసారు.



జండాలు, తోరణాలు కడుతున్న యూటీఎఫ్ నాయకులు

## యుటిఎఫ్ మహాసభలకు ముమ్మర ఏర్పాట్లు

**రోళ్ల, డిసెంబర్ 26 :**
మడకశిర పట్టణంలోని రోడ్లు భవనాలు విశ్రాంతి భవనములో ఆదివారం జరిగే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా 4వ జిల్లా మహాసభలకు యూటీఫ్ నాయకులు ముమ్మరంగా ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లులలో భాగంగా మడకశిర పట్టణమంతా యూటీఎఫ్ జెండాలు, తోరణాలను యుటిఎఫ్ కామ్రేడ్స్ శ్రీ సత్య సాయి జిల్లా యు.టి.ఎఫ్. గౌరవ అధ్యక్షులు కే .భూతన్న జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప గుడిబండ మండల ప్రధాన కార్యదర్శి జి. యల్. కదురన్న లు ఏర్పాటు చేసి సర్వంగసుందరంగా ముస్తాబు చేస్తున్నారు.



మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న తిప్పేస్వామి

## భక్తితోనే ముక్తి

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**గుడిబండ, డిసెంబర్ 26:**
ప్రతి మానవునికి భక్తితోనే ముక్తి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల మండల పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిప్పే స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలు కలిగి ఉండాలని అప్పుడే సమాజం సమైక్యంగా శాంతియుతంగా ఉంటుందన్నారు. అందులో భాగంగానే అయ్యప్ప స్వామి భక్తులు నెల 2 నెలలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో పూజ భజన కార్యక్రమం నిర్వహించి ఇరుముడితో దేవుని సన్నిధికి చేరుకొని తమ మొక్కుబడును తీర్చుకుంటారన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు తిప్పే స్వామికి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు, నాయకులు సన్నమారప్ప సిద్ధప్ప షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న యూటీఫ్ నాయకులు

## యూటీఫ్ 4వ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

**రోళ్ల, డిసెంబర్ 26 :**
మడకశిర పట్టణంలోని రోడ్లు భవనాల విశ్రాంతి భవనములో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఫ్) శ్రీ సత్య జిల్లా నాలుగవ జిల్లా మహాసభలను పోస్టర్స్ ను శ్రీ సత్య సాయి జిల్లా యూటీఫ్ నాయకత్వం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, గౌరవాధ్యక్షులు కే భూతన్న డి.శ్రీనివాసులు, సహా అధ్యక్షులు జి ఎచ్ బాబు సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఈ. నారాయణ స్వామి లు కలసి సంయుక్తంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ సత్య జిల్లా అధ్యక్షులు శ్రీ శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 న ఆదివారం నిర్వహించే యూటీఫ్ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కార విషయాలే కాకుండా, సామజిక దృక్పధంతో సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని, అందులో భాగంగా కరోనా సమయంలో ప్రజలకు ఆహార వస్తువులు అందజేయం, వెంటిలేషన్ సౌకర్యాలు కల్పించడం, ఎస్ఎస్సి విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించడం, రక్త దాన శిభిరాలు ఏర్పాటు చేయడం అనేవి అభిందనీయమన్నారు.



వినతులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారి

### భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి
## రెవెన్యూ స్పెషల్ క్యాంప్

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డుల సమస్యలను పరిష్కరించేందుకే శుక్రవారం రెవిన్యూ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. మొదటి రోజు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామ రెవిన్యూ పరిధిలోని రైతుల సమస్యలపై రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ లలిత కుమారి, ఆర్ఐ జెర్మియా వినతులను స్వీకరించారు వినతులను స్వీకరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా రెవిన్యూ స్పెషల్ క్యాంపులు నిర్వహించి వినతులను స్వీకరిస్తామన్నారు. ఈ నెల 31 వరకు పెద్దకడబూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రెవిన్యూ స్పెషల్ క్యాంప్ జరుగుతుందన్నారు. నిషేధిత జాబితాలో (22ఏ1) ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న పట్టా భూములు, వెబ్ ల్యాండ్ అడంగల్ నందు ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్న భూములు, చుక్కల భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వినతులను స్వీకరిస్తామన్నారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలపై విచారణ చేసి పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపును సన్మానిస్తున్న దృశ్యం

## టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసేపును కలిసిన టీడీపీ నేతలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కోడిగుడ్ల ఏసేపును శుక్రవారం పెద్దకడబూరులో ఆయన స్వగృహం నందు టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన కోడిగుడ్ల ఏసేపుకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టీడీపీ సీనియర్ నాయకులుగా ఉన్న కోడిగుడ్ల ఏసేపుకు టీడీపీ అధిష్టానం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సముచిత స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు టీడీపీ పెద్దపీట వేస్తుందన్నారు. టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలను అధిష్టానం ఎప్పటికీ మరువదని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి అందరూ కలిసికట్టుగా పని మండలంలోని అన్ని పంచాయతీలను, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ అన్నింటిలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంచోది సుదర్శనం, చెన్నకేశవ, కోడిగుడ్ల దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్యకు సన్మానం

**కౌతాళం, డిసెంబర్ 26:**
తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతం కోసం కష్టపడిన వ్యక్తి, మంత్రాలయం నియోజకవర్గ ప్రజల్లో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత, బీసీల్లో బలమైన నాయకుడిగా ఉన్న చూడి ఉలిగయ్యను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌతాళం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు , తెలుగుదేశం పార్టీ కౌతళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ ,తెలుగు యువత నాయకులు గొట్టయ్య, సుభాన్ భాష,సుధాకర్, దుర్గాదాస్, గురు తదితరులు పాల్గొన్నారు.



చూడి ఉల్లిగయ్యను సన్మానించిన టిడిపి నాయకులు



ఉల్లిగయ్యను సన్మానిస్తున్న అల్లూరి వెంకటపతి రాజు. డాక్టర్ నీలి రాజానంద్

## అంగన్వాడీ కేంద్రానికి తాయత్తులు ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి వేసిన తాళానికి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసి తాయత్తులు కట్టి వేలాడదీశారు. క్రిస్మస్ పండుగ సందరరేగా సెలవు కావడంతో అంగన్వాడీ కేంద్రానికి తాళాలు వేసి ఉండడం చూసి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అంగన్వాడీ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సొసైటీ వద్ద సైతం క్షుద్ర పూజలు చేసిన తాయత్తులను కట్టి వెళ్లారని సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప తెలిపారు. అలాంటి వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



అంగన్వాడీ కేంద్రానికి వేసిన తాళానికి అంత్రాలు వేలాడదీసిన దృశ్యం
సొసైటీ ఆవరణలో తాయత్తులు కట్టిన దృశ్యం

## క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ విజేత హెచ్ కైరవాడి జట్టు

### రన్నరప్‌గా నిలిచిన పెద్దకడబూరు జట్టు..

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
పెద్దకడబూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించిన క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా హెచ్ కైరవాడి జట్టు నిలిచింది. శుక్రవారం హెచ్ కైరవాడి, పెద్దకడబూరు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన హెచ్ కైరవాడి జట్టు మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. 87 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పెద్దకడబూరు జట్టు కేవలం 54 పరుగులు చేసింది. దీంతో విజేతగా నిలిచిన హెచ్ కైరవాడి జట్టుకు టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి అనుచరులు టీడీపీ యువనేతలు బాపురం ఇంద్రసేనా రెడ్డి, నీలకంఠ రెడ్డి రూ. 30,116, రన్నరప్‌గా నిలిచిన ఎస్సీ కాలనీలోని సీనియర్ మాజీ ఆటగాళ్లు కడివెళ్ల పెద్దయ్య, గుమ్మల లక్ష్మన్న, మంచోది అంజినయ్య, తపాల ప్రతాప్, కేబీ సురేష్, విశాలాంధ్ర పత్రిక యాడ్స్ జిల్లా ఇన్‌చార్జ్ నాగరాజు రూ. 20,116 నగదుతోపాటు షీల్డులను అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో ప్రతిభ కనబరచిన హెచ్ కైరవాడి జట్టులోని మహదేవ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కింద రూ. 1516, పెద్దకడబూరు జట్టు సభ్యుడు ఆనందరాజుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కింద రూ. 2116 నగదును పెద్దకడబూరులోని శ్రీ భీరలింగేశ్వర ఫర్టిలైజర్ యజమాని దిట్టికాటి లింగన్న అందజేశారు.

ఈ సందర్భంగాటీడీపీ యువనేత ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వ్యక్తుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని హితవు పలికారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన హెచ్ కైరవాడి జట్టు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుమ్మల రాజేష్, ఆర్గనైజర్లు ఆనందరాజు, గుమ్మల అంతోని, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన హెచ్ కైరవాడి జట్టుకు రూ. 30,116 నగదు అందజేస్తున్న దృశ్యం



రన్నరప్‌గా నిలిచిన పెద్దకడబూరు జట్టుకు రూ. 20,116 నగదు అందజేస్తున్న దృశ్యం



ఆనందరాజుకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద రూ. 2116, మహాదేవ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద రూ. 1516 అందజేస్తున్న దిట్టికాటి లింగన్న

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
పెద్దకడబూరు గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ సీపీఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఏర్పాటైందన్నారు. నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న ఏకైక పార్టీ సీపీఐ అని, అప్పటి నుంచి ఇప్పటి వరకు పేదల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత సీపీఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. అలాగే 2026 జనవరి 18న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ పార్టీ 100 వసంతాల వేడుకలకు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు రాజు, సహాయ కార్యదర్శి తిక్కన్న, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, కార్యదర్శి షేక్షావలి, నాయకులు ఇస్మాయిల్, మహ్మద్, నాగేష్, గోపాల్, వీరేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి వీరేష్

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

### వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
మృతుడు కురువ నల్లన్న కుటుంబానికి అండగా ఉంటామని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కురవ నల్లన్న గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి నల్లన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం మట్టి ఖర్చుల కోసం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో వైసీపీ కార్యకర్త చాకలి దేవన్న గుండెపోటుతో మృతి చెందాడు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున వైసీపీ నాయకులు పెద్ద వీరేష్, చిన్న వీరేష్, చాకలి పెద్ద నారాయణ, లింగన్న గౌడ్, సోమప్ప గౌడ్, ఉసేని, ఇస్సాక్, గోసాలి మహదేవ, యోహాను, గుండాల మహదేవ మృతుడు చాకలి దేవన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే తరపున మట్టి ఖర్చులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



కురువ నల్లన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నేత ప్రదీప్ రెడ్డి



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న వైసీపీ నాయకులు

### ఆదోని జిల్లా ఏర్పాటుచేయాలి,,
### జేఏసీ నాయకుల వినతి ,,
### పోలీసుల బందోబస్తు ,,

## ఎమ్మెల్సీ బీటి నాయుడు ఇల్లు ముట్టడి

**ఆదోని డిసెంబర్ 26:**
ఆదోని జిల్లా కావాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీ నాయకులు దీక్షా శిబిరం నుండి ఊరేగింపుగా వెళ్లి ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఇంటిని ముట్టడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటి ముట్టడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బిటి నాయుడు ఇంటి ప్రహరీ గోడ ఎక్కే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకొని ఆందోళనకారులను కిందికి దింపారు. పెద్ద ఎత్తున జేఏసీ కార్యకర్తలు నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ బీటీ నాయుడు బయటికి వచ్చి జేఏసీ నాయకులు ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జేఏసీ నాయకులు ఇచ్చినటువంటి వినతి పత్రాన్ని సోమవారం వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వస్తానని చెప్పారు. ఈ ప్రాంతం బిడ్డగా ఆదోని జిల్లా కావాలని జెఏసి చేస్తున్న యధార దీక్ష వద్ద కూడా వచ్చి మద్దతు ప్రకటించానని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తేవడమే కాకుండా జిల్లా ఆవశ్యకతను ఆయనకు వివరిస్తానని ఆయన స్పష్టం చేశారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు



ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న టీడీపీ నేతలు నరవ దంపతులు

## పీపీపీ ద్వారా ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణం హర్షనీయం

**పెద్దకడబూరు, డిసెంబర్ 26 :**
పీపీపీ ద్వారా అసంపూర్తిగా ఉన్న ఆదోని మెడికల్ కాలేజీని పూర్తి చేయడానికి కిమ్స్ ముందుకు రావడం హర్షనీయమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ తెలిపారు. శుక్రవారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం 25 శాతం మాత్రం నిర్మించి గాలికి వదిలేసిందని విమర్శించారు. ఆదోని మెడికల్ కాలేజీని దేశవ్యాప్తంగా అమలులో ఉన్న పిపిపి విధానం ద్వారా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర?యించి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి కిమ్స్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. 475 కోట్లతో 58.44 ఎకరాల్లో మెడికల్ కాలేజీ,400 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ , హాస్టల్ నిర్మించ బోతున్నారన్నారు. దీని ద్వారా ఆదోని ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, విద్యార్థులకు వైద్య విద్య తక్కువ ధరకే దొరుకుతుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీని అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు చేసినా, వీటిలో పాల్గొన్న సంస్థలను జైలులో పెట్టిస్తానని బెదిరించిన, అదరక, బెదరక ముందుకొచ్చిన కిమ్స్ సంస్థకు ఆదోని ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. కేంద్ర మార్గదర్శలకు అనుకూలంగా వయబిలిటీ గ్యాప్ ఫండ్ లాంటి ప్రోత్సాహాలతో మెడికల్ కాలేజీ నిర్మాణానికి సహకరిస్తున్న చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణ, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్

## మరుగుదొడ్లు నిర్మిస్తాం

**ఆదోని డిసెంబర్ 26:**
నిజాముద్దీన్ కాలనీ ఏరియా సచివాలయం వద్ద ప్రజా సమావేశం నిర్వహించారు. ఈరోజు నిజాముద్దీన్ కాలనీ ఏరియా సచివాలయం సమీపంలో ఏరియా ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కృష్ణ కౌన్సిలం, ఫయాజ్ అహ్మద్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా 8 నెలల క్రితమే కౌన్సిల్‌లో శాంక్షన్ అయిన మరుగుదొడ్ల నిర్మాణంపై చర్చ జరిగింది. ఈ విషయాన్ని ఏరియా ప్రజలతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన మునిసిపల్ కమిషనర్ త్వరలో టెండర్లు వేసిన అనంతరం కౌన్సిల్ ఆమోదం తీసుకొని మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే, ఎవరికైనా స్వంతంగా ఇంటి ముందు మరుగుదొడ్లు నిర్మించుకోవాలనుకుంటే ప్రభుత్వ పథకాల ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు.





ఆదోని జిల్లా కోసం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఆదోని జిల్లా చేయాలని కొవ్వొత్తుల ర్యాలీ

**ఆదోని డిసెంబర్ 26:**
ఆదోని డివిజన్ ను జిల్లా చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ పట్టణం గుండా సాగింది. అనంతరం బీమాస్కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. జేఏసీ నాయకులు రఘురామయ్య, నూర్ అహ్మద్, పగడాల కోదండ, దేవిశెట్టి ప్రకాష్, దస్తగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో రాధాకృష్ణవేణి ..**

**ముద్దనూరు, డిసెంబర్ 26:** స్థానిక మండల అభివ ృద్ధి కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణవేణి పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామాల్లో ప్రగతి నివేదిక, సమస్యల నివేదిక తీసుకురావాలని తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీలు తదితర ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరు కావాలన్నారు.


వరి వడ్లను పరిశీలిస్తున్న అటవీ సిబ్బంది

# జంట ఏనుగులు దాడులు

**రామకుప్పం, డిసెంబర్ 26:** మండలంలోని ననియాల గ్రామ పరిసరాల్లో ఉన్న పంటలను జంట ఏనుగులు దాడులు చేశాయి. గురువారం రాత్రి రాగి, వరి నూర్పిడి అయినా పైరు, గింజలను తిన్నంత తిని రైతులకు అపార నష్టం కలిగించింది. చీకటి పడితే జంట ఏనుగులు ఏదో ఒక గ్రామ సమీపంలోని పంటలపై పడి ధ్వంసం స ృష్టిస్తున్నాయి. అటవీ అధికారులు, ట్రాకర్లు టపాకాయలు బాణాసంచా పేల్చి ఏనుగుల దారిని మళ్లించేందుకు విశ్వ ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. అటవీ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి పరిహారం అందిస్తామని రైతులకు తెలిపారు.


మండల అధ్యక్షుడు వెంకటరమణ


కార్యదర్శి కామరాజు నాయక్

# నేడు టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

**రామకుప్పం, డిసెంబర్ 26:** టిడిపి సమన్వయ కమిటీ సమావేశం శనివారం ఎం ఆర్ ఆర్ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కామరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. మండలంలోని టిడిపి మండల కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, రెస్కో పాలకమండలి సభ్యులు, ఏఎంసి సభ్యులు, ఉడ కమిటీ సభ్యులు, మహిళ కమిటి సభ్యులు, తెలుగు యువత, ఐటిడిపి , క్లస్టర్, కో క్లిస్టర్ , యూనిట్, కో యూనిట్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు ,కమిటీ, ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ హోదాలో ఉన్న నాయకులు సమన్వయ కమిటీలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# కేజీబీవీ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు జమ

**ఏజీసీడీఓ అనిత ..**



**పుట్టపర్తి, డిసెంబర్ 26:** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల తల్లుల ఖాతాల్లో కాస్మెటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు ఏపీసి దేవరాజ్, ఏజీసీడీఓ అనిత తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం వివరాలు వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 30 కేజీబీవీ లలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 7,735 మంది విద్యార్థినులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.100 చొప్పున 10 నెలల కాలానికి మొత్తం రూ.77,35,000 కాస్మెటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ మొత్తం నేరుగా విద్యార్థినుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 10, 11, 12వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థినుల పబ్లిక్ పరీక్షల రవాణా ఖర్చుల నిమిత్తం ఒక్కో విద్యార్థికి రూ.350 చొప్పున మొత్తం 2,927 మంది విద్యార్థినులకు రూ.10,24,450 మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి తల్లుల ఖాతాల్లో జమ చేసిందన్నారు.

# వసూల్ రాజా హల్‌చల్..!

**వసూళ్లలో 'మహా'దిట్ట ఆ.. పీ.ఏ!**
**అధికార పార్టీకి కలంకంగా మారిన వైనం..**
**ప్రభుత్వ స్థలాలలో కమిషన్లు,**
**అక్రమ నిర్మాణాలపై భారీ వసూళ్లు..**
**ప్రతి పనికి ఓ రేటు..**
**అధికారులను బెదిరింపులు..**
**బెంబేలెత్తిపోతున్న రియల్టర్లు,**
**మధ్యవర్తులు, కాంట్రాక్టర్లు,**
**లల్లడిల్లుతున్న ప్రజలు..**



**బద్వేల్, డిసెంబర్ 26:** దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సామెత చక్కగా పాటిస్తూ, రెండు చేతుల దండిగా దండుకుంటున్న ప్రస్తుత ఓ..పీ.ఏ. మాజీ పి ఏ.ల వైఖరిపై బద్వేల్ నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ కీలక నేతకు సరైన విషయ పరిజ్ఞానం లేకపోవడం, స్వతహాగా ఆస్తిపరుడు కావడంతో, వసూళ్లు, అక్రమాలపై అంతగా ఆసక్తి లేకపోవడంతో ఆ పి.ఏ.ల కు అది కలిసి వచ్చిందన చెప్పవచ్చు. ఇంకేముంది.. సార్ చెప్పారంటూ అన్నింటికీ తానే అంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను ప్రభుత్వ అధికారులను మోసగిస్తూ బెదిరిస్తూ, భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార పర్యటనలకు లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయంటూ బిల్డర్లను డిమాండ్ చేస్తూ బెదిరిస్తున్నట్లు తెలిసింది. చివరకు దైవ దర్శనం, కోసం నియోజకవర్గ ఇన్చార్జి లెటర్లు పొందాలంటే ఆ వీ.ఏ.ల చెయ్యి తడపాల్సిందే . తన మాట వినకుంటే ప్రభుత్వ అధికారులు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అంటూ.హుకూం జారీ చేస్తాడని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

బద్వేల్ పట్టణంలో డీకేటి పట్టాల అక్రమ నిర్మాణాల విషయమై అధికారులపై నిత్యం ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ఫైల్లను అప్రూవల్ చేయిస్తూ, అనధికార నిర్మాణాలకు కేంద్ర బిందువుగా ఉండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాడన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఈయన గారు ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను హేళన చేస్తూ, చులకన భావంతో పిలుస్తూ అవమానించడం క్షమించరాని నేరం. ఆదాయం తప్ప ఇతర ధ్యాస లేని ఇరువురు చివరకు ప్రతిపక్ష పార్టీల వారిని కూడా వదలడం లేదు.కొందరు వైఎస్ఆర్సిపి నేతల వద్ద విద్యుత్ కనెక్షన్ ఎన్ ఓ సి ల కోసం కొంతమంది గుత్తేదారుల వద్ద లక్షలు రూపాయలుకమిషన్ లు గా ఇచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ ఎమ్మెల్యే వారికి తెలిసే ఈ పి.ఏ.లు ఇదంతా చేస్తున్నారా లేదా వారిని బురిడీ కొట్టించి బద్వేల్ నియోజకవర్గం లోచక్రం తిప్పుతున్నారా అన్న ప్రశ్న ఇప్పుడు బద్వేల్ నియోజకవర్గ కార్యకర్తల్లో చక్కర్లు కొడుతుంది. ఇలా ప్రతి విషయంలో రాజకీయ జోక్యం లోకి వచ్చే అంశాలపై కమిషన్లు వసూలు చేయడంలో ఆ పి.ఏ.లు నే సూత్రధారని ప్రచారం జరుగుతోంది. నాకు నియోజకవర్గ ఇన్చార్జ్ ముఖ్యం ఇంచార్జ్ పర్సనల్ పి.ఏ. లు మేము చెప్పిందే వేదం అంటూ అనేక మందిని ప్రలోభాలు పెడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఒకానొక సందర్భంలో రెవెన్యూ డివిజన్ అధికారి, తాహాశీల్దార్ లను సైతం బెదిరించినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే ఇటీవల కాలంలో కొంతమంది వైఎస్ఆర్సిపి కార్యకర్తల దగ్గర కూడా కొన్ని సెటిల్మెంట్లు చేశారన్న ప్రచారం కూడా పెద్ద ఎత్తున వినిపిస్తుంది. ఆ పార్టీ కార్యాలయం విభాగంలో సిబ్బంది. కూడా వారి ముందు సలాం చేయాల్సిందే. ఇతర పి.ఏ.లు సైతం ఈ అన్నలగారికి అనిగి ,మణిగి ఉండాల్సిందే. అధికార పార్టీ పాలకులు ప్రభుత్వ ఉద్యోగులను పి.ఏ.లు గా నియమించుకుంటే ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటిస్తూ గౌరవంగా పనిచేస్తారని. ఈ ప్రైవేటు పి.ఏ.లను పెట్టుకుంటే వారు ఇలాగే బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడి నాయకులకు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

***ప్రైవేట్ పీఏలు ప్రమాదమే...***
***ప్రజాప్రతినిధులారా తస్మాత్ జాగ్రత్త..***

ప్రైవేటు పి.ఏలను నమ్ముకుంటే ఎప్పుడైనా నట్టేట మునగాల్సిందే. ఇది అనేక మంది నేతలకు ఎదురైన పరాభవమే. అధికారం లో ఉండగా ఆ పి.ఏ.ల పెత్తనం ఆయా పార్టీలకే చెడ్డపేరు వచ్చేలా చేస్తున్నారనేది జగమెరిగిన నగ్నసత్యం. ప్రజా ప్రతినిధుల వద్దకు వచ్చిన ప్రజలకు, అధికారులకు సంధాన కర్తగా ఉండాల్సిన పి.ఏ.లు నేతల వ్యక్తిగత అంశాల్లోకి అనవసరంగా చొరబడి పాలనపై పట్టు బిగిస్తున్నారన్న వాదనలు అనేకం వినిపిస్తున్నాయి. అధికారికంగా జవాబుదారితనం లేకపోవడంతో, ఉన్నన్నాళ్ళు చక్రం తిప్పి కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించు కుంటున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ పి.ఏ.ల వైఖరిపై అనేకమంది ప్రజాప్రతినిధులు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిని పక్కన పెట్టేశారు. గతంలో రాష్ట్ర హోం మంత్రి అనిత పీ.ఏ.పై ఇలాంటి ఆరోపణలు వస్తే వెంటనే తొలగించారు. అలాగే కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పీ.ఏ.ల పై ఆరోపణలు రావడంతో వారిని నిర్దాక్షణంగా తొలగించారు.కీలకమైన ప్రజా ప్రతినిధుల వద్ద పి.ఏ. ల పెత్తనం బాగా పెరిగిపోయిందన్న విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. వీటికి పాలకులు వెంటనే అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

**నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 26:** బద్వేల్ నియోజకవర్గ అభివ ృద్ధి మరియు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కె. రితేష్ కుమార్ రెడ్డి శుక్రవారం బద్వేల్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించారు. బద్వేల్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందాల్సిన సేవలను సత్వరం అందించేందుకు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు , బద్వేల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు.


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి

అధికారుల సమక్షంలోనే పలు సమస్యలపై రితేష్ రెడ్డి చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇంచార్జ్ రితీష్‌కు సన్మానం

**ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు..**

**బద్వేల్, డిసెంబర్ 26:** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల క్రిష్ణకిషోర్ ఆధ్వర్యంలో యూనియన్ ఉపాధ్యక్షులు దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రఘు రాములు, ట్రెజరర్ దేరంగుల


మాజీ ఎమ్మెల్యే విజయమ్మని సన్మానిస్తున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు


నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు

నరసింహులు, సహాయ కార్యదర్శి ఏ. కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాజారెడ్డి, రహీమ్, రవికుమార్, చాంద్ బాషా లు టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ నాయకులు బొజ్జ రోశన్న, ఆర్డిఓ చంద్రమోహన్, బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజును కలసి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా సహకరిస్తామని ఈ సందర్భంగా వారు ఏపీ ఎంఎస్ నాయకులకు హామీ ఇచ్చారు.

# యూటీఫ్ మహాసభలకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు ఆహ్వానం

**రోళ్ల, డిసెంబర్ 26 :** మడకశిర పట్టణంలోని రోడ్లు భవనాల విశ్రాంతి భవనంలో ఆదివారం జరుగు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఫ్) శ్రీ సత్యసాయి జిల్లా నాల్గవ మహాసభలకు శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, ఎం. ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని యూటీఫ్ మడకశిర నాయకులు ఆహ్వానించారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి అందించారు.



యూటీఫ్ మహాసభలకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని ఆహ్వానిస్తున్న నాయకులు

# టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి ఇస్మాయిల్‌కు సన్మానం

**దువ్వూరు, డిసెంబర్ 26:** మైదుకూరు నియోజకవర్గం, వనిపెంట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ పార్లమెంట్ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా దువ్వూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం ఆయనను వనిపెంటలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ?పార్లమెంట్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఇస్మాయిల్‌ను దువ్వూరు మండల మైనార్టీ నాయకులు మరియు ఇతర ముఖ్య నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల మైనార్టీ నాయకుడు తాహిర్ హుస్సేన్, చింతకుంట హుస్సేన్ షా, మాజీ పీహెచ్సీ చైర్మన్ అందే శ్రీనివాసులు, చిరాకి మహబూబ్ షరీఫ్, నంద్యాల పేట ఇమామ్ పాల్గొన్నారు.


ఇస్మాయిల్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు


'డైరెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్ పోలు రామ మోహన్ రెడ్డి

# సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందండి

**సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి..**

**దువ్వూరు, డిసెంబర్ 26:** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసియస్) ద్వారా రుణాలు పొందిన రైతులు ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దువ్వూరులోని సహకార సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్లు మరియు బ్యాంక్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ రుణాలను గడువులోగా రెన్యువల్ చేసుకోవడం ద్వారా వడ్డీ భారం నుండి ఉపశమనం పొందవచ్చని, ఇది రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. రుణాల మంజూరు విషయంలో రైతులు ఎవరినీ నమ్మి మోసపోవద్దని, నేరుగా బ్యాంకుకు వచ్చి అధికారులను సంప్రదించి పారదర్శక సేవలు పొందాలని సూచించారు. రాబోయే కాలంలో రైతులకు అవసరమైన కొత్త రుణాల మంజూరుపై సమావేశంలో కీలక నిర?యాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మార్తల వెంకటేశ్వర్ రెడ్డి, బోధనపు శివకుమార్, డీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ సీఈవో రామమోహన్, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, సారుకోళ్ల గంగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


మురికి కాల్వలో మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

# వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలి

**మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి.**

**బద్వేల్, డిసెంబర్ 26:** వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించినట్లయితే అక్కడ సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో తిప్పనపల్లిలో, శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ప్రతి వీధిలో డ్రైనేజీ, నీటి నిల్వ గుంతలు, తడి ప్రదేశాలు గుర్తించడం జరిగింది. ప్రతి ఇంటిలో లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. వారికి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. కాలువలలో అబేట్, నిల్వ ఉన్న నీటిలో లార్వా ఉత్పత్తి కాకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత 20 రోజులుగా తిప్పనపల్లి, దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. సుదూర ప్రాంతాలకు పోకుండా అవసరమైన మెడికల్ క్యాంపులను నిర్వహించి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. ఆ మేరకు సహకరిస్తే మెరుగైన ఆరోగ్యం అందుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దని, ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, వైద్య సిబ్బంది మల్లేశ్వరి, స్వరూపరాణులు పాల్గొన్నారు.

# రేపు గుడిపాడులో 'హిందూ సమ్మేళనం'




**దువ్వూరు,డిసెంబర్ 26 :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఈనెల 28వ తేదీ భారీ 'హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు గుడిపాడు ఉప మండల ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ యస్ యస్ ) స్థాపితమై 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందరాన్నే పురస్కరించుకుని ఈ సమ్మేళనాన్ని తలపెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. "సంఘే శక్తి కలౌయుగే" అనే నినాదంతో హిందూ సమాజాన్ని జాగ ృతం చేయడం, ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలను పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా హిందూ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, మత మార్పిడులకు అడ్డుకట్ట వేయడం, దేవాలయ వ్యవస్థను కాపాడుకోవడం మరియు సామాజిక సామరస్యతను నిర్మించడం వంటి అంశాలపై ఈ సమ్మేళనంలో చర్చించనున్నారు. అలాగే భారతీయ కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కమిటీ సభ్యులు గుర్తు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు గుడిపాడులోని శ్రీ కొత్త రామాలయం వద్ద ఈ సమ్మేళనం జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ విద్యా చైతన్యానంద మాతాజీ (అచలానంద ఆశ్రమం, తోట్లపల్లె), ప్రధాన వక్త, ఉల్లి బాల రంగయ్య (జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్), మార్తల నారాయణరెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ కోరింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**రామకుప్పం, డిసెంబర్ 26:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆసుపత్రిలో టాటా డిజిటల్ సర్వే పరిరక్షణను పరిశీలించారు. ఫార్మసిస్ట్ పై ఆరోపణ రావడంతో ఫార్మసీని సందర్శించి వీధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంజీవని కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే కార్యక్రమానికి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ ను రైతులు కలిసి హంద్రీ-నీవా జలాలను చెరువులకు అనుసంధానం చెయాలని కోరారు. మణింద్రం పాఠశాలలో పురాతమైన వ ృక్షాలను తొలగించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కౌలేష్ కు ఆదేశించారు. అటవీ ప్రాంతంలో చెరువులు, కుంటలు నిండిపోవడంతో ఇసుక కొరత ఏర్పడుతూ అభివ ృద్ధి పనులు ముందుకు సాగడం లేదని పలువురు నేతలు ఆయన ద ృష్టికి తీసుకువచ్చారు. అటవీ ప్రాంతం నుంచి ఇసుకను తరలించుకునేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. కుప్పం అటవీ రేంజర్ తో చర్చించి అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసిల్దారును ఆదేశించారు. ఆయన వెంట జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గంగాదేవి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న మణీంద్రం గ్రామస్తులు


వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ బ్రహ్మయ్య

# వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆర్డీవో వసంత బాబు.. తహసీల్దార్ బ్రహ్మయ్య ..

**కనేకల్, డిసెంబర్ 26:**
కణేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు,తాసిల్దార్ బ్రహ్మయ్య వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.రైతుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని సకాలంలో తమ సమస్యలు పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంలో మండల టిడిపి కన్వీనర్ యర్రగుంట వన్నారెడ్డి, సోదరుడు వెంకటరామిరెడ్డి మరియు రైతులు, ప్రజలు, రెవెన్యూ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం పట్టివేత

*270 బియ్యం ప్యాకెట్లు సీజ్..*

**యాడికి. డిసెంబర్ 26 :**
యాడికి మండల పరిధిలోని దైవాలమడుగు గ్రామ సమీపంలోని స్మశాన వాటిక వద్ద శుక్రవారం తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఎస్సై వెంకటరమణ. సి ఎస్ డి టి మల్లేష్ ప్రత్యేక పోలీసుల తో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఐచర్ వాహనమును వారు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరక ఎస్సై వెంకటరమణ. సిఎస్డిటి మల్లేష్ ప్రత్యేక పోలీసు బలగాల దైవాలమడుగు వద్ద సోదాలు నిర్వహించగా మండలం గుండా అక్రమంగా కర్నూలు జిల్లా డోన్ నకు రేషన్ బియ్యం తరలిస్తున్న ఐచర్ ఏపీ39%బ% 8440 నంబర్ గల వాహనమును పట్టుకొని వాహనంలో 270 ప్లాస్టిక్ సంచులు, 13.50 టన్నుల. బియ్యం తరలిస్తున్న దాసరి నారాయణస్వామి. రంగేశ్వర. సుంకన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


రేషన్ బియ్యం వాహనం పట్టుకున్న ఎస్సై వెంకటరమణ. సి ఎస్ డి టి మల్లేష్. పట్టుబడిన రేషన్ బియ్యం ఐచర్ వాహనం

# వైభవంగా శ్రీ కెంచమాంబ దేవికి అభిషేకం


శ్రీ కెంచమాంబా దేవికి పూలతో అలంకరణ

**అమరాపురం, డిసెంబర్ 26:**
మండల పరిధిలో గౌడన్నకుంట గ్రామంలో వెలిసిన శ్రీ కెంచమాంబా దేవి ఆలయం. శ్రీ కెంచమాంబ దేవి కి శుక్రవారం అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలు అర్చకులు చిదానంద స్వామి నిర్వహించారు. శ్రీ కెంచమాంబ దేవికి పూలతో అలంకరణ చేసి వచ్చిన భక్తాదులకు మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ కెంచమాంబ దేవి ఆలయం ప్రాంగణంలో నాగులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు వైభవంగా జరుపుకున్నారు. భక్తుల తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.


నాగులకు పూలతో అలంకరణ పూజలు. పూజల్లో పాల్గొన్న భక్తులు


శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు హరీష్ బట్టర్
శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు హరీష్ బట్టర్.

# వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

**అమరాపురం, డిసెంబర్ 26:**
అమరాపురం తాసిల్దార్ కార్యాలయం ముందు బాగాన వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ శనీశ్వర స్వామి ఆలయం. శుక్రవారం శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేకంగా అభిషేకం , కుంకుమ అర్చన, విశేష పూజలు అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. వివిధ పుష్పాలతో అలంకరణ చేశారు. భక్తులు పూలు, పండ్లు స్వామివారికి నైవేద్యంగా పెట్టి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. అర్చకులు హరీష్ బట్టర్ మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.


పూజలో పాల్గొన్న భక్తులు

# యాడికిలో డ్రై డే ఫ్రైడే

**యాడికి, డిసెంబర్ 26 :**
యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు శుక్రవారం డ్రై డే ఫ్రైడే భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని యాడికి నాలుగో సచివాలయము నందు గల పెద్ద పేట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఇంటింటికి వెళ్లి ఇంటిలోని తోట్ల యందు లార్వా పరిశీలించి లార్వా ఉన్నచో తొట్లను క్లీన్ చేయించారు అలాగే ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేసి ఎవరికైనా జ్వరం వచ్చినచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలియజేయడం జరిగినది ప్రతి శుక్రవారం తప్పక ఫ్రైడే డ్రై డే కార్యక్రమండ్రై డే నిర్వహించాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగినది తాగి పడేసిన టెంకాయ బొండాల నందు తాగి పడేసిన టీ కప్పులు నందు రిఫ్రిజిరేటర్ వెనుక భాగమున బాక్స్ నందు ఇంటి ఆవరణంలో పూల కుండీలను మరియు ఇంటి ఆవరణంలో గల పాత టైర్లనందును నీరు నిల్వ ఉంచకుండా చూడవలెను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు యాడికి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్. మేల్ హెల్త్ మద్దిలేటి ఆశా కార్యకర్త మల్లేశ్వరి మొదలగు వారు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కలిగిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు. సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్


పెద్దపేట గ్రామంలో కాల్వల్లో మందు పిచికారి చేస్తున్న దృశ్యం. నీటి తొట్లను పరిశీలిస్తున్న ఆధికారులు

# సిఐటియు అఖిలభారత 18వ మహాసభకు తరలిరండి

## సిఐటియు జీపు జాత..



జీపు జాతలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**యాడికి, డిసెంబర్ 26 :**
విశాఖపట్నంలో జనవరి 4న నిర్వహించనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభకు తరలిరావాలని సిఐటియు నాయకులు కోరారు. యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ల శుక్రవారం సిఐటియు నాయకుల సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్వి. నాయుడు, కార్యదర్శి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు రామాఆంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లన్న, మల్లేష్, సీఐటీయూ యాడికి మండల ప్రాజెక్టు లీడర్ మహాలక్ష్మి, సీఐటీయూ నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్నఆధ్వర్యంలో జీపు జాత నిర్వహించారు. జనవరి 4న జరిగే కార్మిక మహా ప్రదర్శన – చలో విశాఖ పట్టణంలో 18వ అఖిలభారత బహిరంగ సభలను జయప్రదం చెయ్యాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ జీపు జాతర కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానంతరం కార్మికవర్గం ఎన్నడూ లేనంతగా నేడు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలను అణిచివేస్తున్నాయి. కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఒక వైపు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలు పాతాళంలో ఉన్నాయి. మరోవైపు అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు వందల రెట్లు పెరుగుతుంటే దేశంలో అసమానతలు, పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారిందన్నారు.
2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు భారతదేశంలోని సంపద స ృష్టికర్తలైన అసంఘటిత, సంఘటిత, స్కీమ్, కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ తదితర రంగాలలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మిక వర్గం సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమానికి దిశా నిర్దేశం చేయనున్నది. అంతేకాక కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయాలను రూపొందించబోతున్నది. కార్మికవర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాడనున్నది. కార్మికవర్గ అనుకూల విధానాలను అమలు చేయించడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచడం కోసం సమర శంఖారావం పూరించనున్నది. అఖిల భారత మహాసభలలో చర్చించి రూపొందించిన కర్తవ్యాలను జనవరి 4న జరిగే బహిరంగ సభ ద్వారా దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనున్నది. దీనికి ముందు మధ్యాహ్నం 2 గంటలకు ఆర్టీసి కాంప్లెక్స్ అంబేద్కర్ విగ్రహం నుండి లక్ష మందితో కార్మిక మహాప్రదర్శన జరుగుతుందన్నారు.
ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారదం రాష్ట్ర కార్మికవర్గానికి గర్వకారణం అన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చి జనవరి 4న జరిగే కార్మిక మహా ప్రదర్శన – బహిరంగ సభలను జయప్రదం చేయాలని .సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేస్తు జరుగుతున్న జీపూజాతాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్వి. నాయుడు, కార్యదర్శి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు రామాఆంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లన్న, మల్లేష్, సీఐటీయూ యాడికి మండల ప్రాజెక్టు లీడర్ మహాలక్ష్మి, సీఐటీయూ నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

*185 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక*
*ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ..*



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, స్థానిక ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యార్థులు తమ విద్యతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.వి. ప్రతాప రెడ్డి కళాశాల ప్రెసిడెంట్ పి.వి. రమణారెడ్డి కళాశాల సెక్రటరీ కె. నిర్మలమ్మ కళాశాల ప్రిన్సిపాల్ సరిత కళాశాల సిడిసి కన్వీనర్ డా. కె.పి. వెంకటేశ్వరరావు, లోకేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

## ఎంపీడీవో జి.గంగాధర్..

**అగళి, డిసెంబర్ 26 :**
మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలల వసతి గ ృహాన్ని శుక్రవారం రాత్రి 8 గంటలకు స్థానిక ఎంపీడీవో జి గంగాధర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఇందులో భాగంగా రాగి జావా,ఆహార పదార్థాలు అయిన ఎగ్ కర్రీ ఫలావు,మొదలైన వాటిని పరిశీలించి,భోజనం గురించి పిల్లలతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు.కోడిగుడ్లు నాణ్యత గురించి తెలుసుకున్నారు.లోపాలు వుంటే వాటిని సరిచేసుకోవాలని ఆదేశించారు.వంటగది డైనింగ్ హాలు పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. పిల్లలకు అందించే భోజనం నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థుల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ గంగాధర్,వసతి గ ృహ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్


వంట నాణ్యతను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్. విద్యార్థుల చదువుపై ఆరాతీస్తున్న ఎంపీడీవో గంగాధర్

# అమ్మవారికి వెండి పుష్పాలంకరణ

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26:**
రెండవ రోడ్డు చివర గల హెచ్ఎల్సీ కాలనీ నందు వెలసిన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో పుష్య మాసం శుక్రవారం లో పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో ఉదయం విశేష పూజలు అభిషేకాలను నిర్వహించారు. 108 వెండి 8 కమలాలతో కూడిన పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. సాయంత్రం అమ్మవారి కీర్తనలు భజనలతో ప్రాంతం ఆధ్యాత్మికత సంతరించుకుంది. మహా మంగళహారతి అనంతరం భక్తానులకు ప్రసాద వితరణ చేశారు ఆలయ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయకుమార్ తెలిపారు


ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**యాడికి, డిసెంబర్ 26 :**
యాడికి మండల కేంద్రంలోని కుంటకట్టపై వెలసిన సికిందర్ హాజీవలి దర్గాలో శుక్రవారం అజ్మీర్ ఖాజా గరీబ్ నమాజ్ స్వామివారి చెట్టి సందర్భంగా స్వామివారి చద్దర్ (గల్)కు సికిందర్ హాజీవలి స్వామి వారి దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు బషీర్, సత్తార్, దాదు, సాదక్ వలి, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖ్వాజా గరిబ్ నవాజ్ 814 ఉరుసు ఉత్సవాలు

**అనంతపురం కల్చరల్ , డిసెంబర్ 26 :**
స్థానిక శ్రీనివాస్ నగర్లోని " షాహే గౌసే ఆజం అసార్" కమిటీ ఆధ్వర్యంలో ఖ్వాజా గరిబ్ నవాజ్ 814 వ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి 7 గంటలకు ప్రత్యేక ఫాతేహా, ప్రత్యేక దువా కార్యక్రమం ఉంటాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి క ృప పొందాలని షాహే గౌసే ఆజం కమిటీ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ సెక్రెటరీ %బా%. నవీద్ ఖాన్ ట్రెజరర్ అబ్దుల్ సమీ , కమిటీ సభ్యులు తెలియజేశారు.


యాగం చేస్తున్న వేదపండితులు

# వేద మంత్రోచ్చారణలతో సౌమనస్క యాగం

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26:**
నగరంలోని రెండవ రోడ్డు శ్రీ చంద్ర శేఖర సరస్వతి జ్ఞానపీఠంలో లోక కళ్యాణార్థం మూడు రోజులు యాగంలో భాగంగా మొదటిరోజు వేదమంత్రోఛ్చారణలతో యాగం ప్రారంభించారు. నాంది, పుణ్యాహవచనం, సుబ్రహ్మణ్య మూల మంత్రం, ఆంజనేయ మూల మంత్ర హెూమం పండితులు చేశారు. దాదాపు యాగంలో 450 మంది భక్తులు పాల్గొన్నారు.


ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న తలుపుల కుటుంబ సభ్యులు

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష అభిషేకాలు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26**
శారదనగర్లోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం నందు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. కీర్తిశేషులు తలుపుల రామయ్య కుటుంబ సభ్యులు సాంప్రదాయాలు, ఆచారాలను విడనాడకుండా దాదాపు 75 మంది కుటుంబ ఇంటి దేవుని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జున నాగేంద్ర సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పూల నాగరాజుకు సన్మానం

**అనంతపురం , డిసెంబర్ 26**
అనంతపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పూల నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరిని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, పార్లమెంట్ పార్టీ ఆఫీస్ కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్ కలిసి ఘనంగా సన్మానించారు



# వెయ్యి కోట్ల క్లబ్‌లో దురంధర

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగ˘మించింది. 'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.





# నిరాశపరచిన మోహన్‌లాల్ వృషభ

భాషల హద్దులు దాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న అరుదైన నటుల్లో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఒకరు. సహజమైన నటన, సింపుల్ బాడీ లాంగ్వేజ్, పాత్రలో పూర్తిగా లీనమయ్యే తీరు ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మోహన్‌లాల్‌కు విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఆయన సినిమా అంటే తప్పకుండా కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉండటంతో, ఆయన నుంచి వచ్చే ప్రతి చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన మోహన్‌లాల్ తాజా చిత్రం 'వృషభ' పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదలకు ముందు విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన లభించడంతో పాటు, మోహన్‌లాల్‌ను పవర్‌ఫుల్ పాత్రలో చూపిస్తున్నారన్న ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది. నందకిషోర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాగిణి ద్వివేది కీలక పాత్రలో నటించగా, సమర్జిత్ లంకేష్, నయన్ సారిక మరో జంటగా కనిపించారు. అజయ్, వినయ్ వర్మ, భద్రం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. డిసెంబర్ 25న మలయాళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమాను విడుదల చేశారు.అయితే థియేటర్లలో అడుగుపెట్టిన తర్వాత 'వృషభ' పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో పాటు, తొలి రోజు వసూళ్లు ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేశాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'వృషభ' మొదటి రోజు నెట్ కలెక్షన్లు కేవలం రూ.70 లక్షలకే పరిమితమయ్యాయి. ఇది మోహన్‌లాల్ కెరీర్‌లోనే అత్యల్ప ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలవడం గమనార్హం. మొదటి రోజు నుంచే సినిమాపై నెగటివ్ టాక్ రావడం వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపింది. కథ, కథనంలో బలహీనతలు ఉన్నాయన్న అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తమవుతుండటంతో, వీకెండ్‌లో సినిమా పుంజుకుంటుందా అనే సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. స్టార్ పవర్ మాత్రమే సరిపోదని, కంటెంట్ బలంగా లేకపోతే ప్రేక్షకులు ఆదరించరన్న వాస్తవాన్ని 'వృషభ' మరోసారి రుజువు చేసిందని చెప్పవచ్చు.



# కలెక్షన్లలోనూ ఛాంపియన్




యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.

# నెట్ ఫ్లిక్స్‌లో మళయాళి మూవి




మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది 'కిష్కింధ కాండం' సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో. అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31 నుంచి ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ మరియు కర్ణాటక సరిహద్దులోని కాట్టుకున్ను అనే అటవీ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అడవిలోని రహస్యాలు, మనుషులు మరియు వన్యప్రాణుల మధ్య ఉండే సున్నితమైన, అంతుచిక్కని బంధం చుట్టూ దర్శకుడు ఈ మిస్టరీని తెరకెక్కించాడు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.